క్లుప్తంగా

ఉచిత వైద్యశిబిరం



సిరిసిల్లటౌన్: పట్టణంలో కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రి, పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో సిరిసిల్లలో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో వందమందికి వివిధ వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పూర్ణచందర్, సంఘం సభ్యులు, ఆస్పత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, శ్రీకాంత్, లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

సిరిసిల్లటౌన్: అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కదారి రాములు కోరారు. మంగళవారం పట్టణంలోని కార్మిక భవన్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రిటైర్డ్ అంగన్వాడీ టీచర్లు–ఆయాలకు బెనిఫిట్స్ అందించాలని, రూ. 18 వేల వేతనం ఇవ్వాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, ప్రతీనెల వేతనం సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కదారి రాములు, జిల్లా అధ్యక్షుడు అజ్జ వేణు, మీసం లక్ష్మణ్, పొన్నం రవి తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేత



ఎస్పీకి పుష్పగుచ్ఛం అందిస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట: ఎస్పీ మహేశ్ బి. గితేను మంగళవారం మండల యూత్ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా ఎస్పీ కార్యాలయంలో కలిశారు. సన్మానించి, పుష్పగుచ్ఛం అందించారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బుచ్చిలింగు సంతోష్‌గౌడ్, సురేశ్ ఉన్నారు.

కల్వర్టు మరమ్మతులు చేపడుతాం

సాక్షి స్పందన

కోనరావుపేట: మండలంలోని కనగర్తి శివారులో పొలాలకు వెళ్లే దారిలో కోతకు గురైన కల్వర్టుకు మరమ్మతులు చేపట్టి రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని మండల పరిషత్ అధికారులు పేర్కొన్నారు. 'కూలిన కల్వర్టు–రైతుల తిప్పలు' అనే శీర్షికన సాక్షిలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. గ్రామపంచాయతీ నిధుల నుంచి మరమ్మతు పనులు చేసేందుకు కార్యదర్శికి ఆదేశాలు జారీచేశామని పేర్కొన్నారు.

ఉపాధిహామీ పనుల పరిశీలన



కూలీలతో మాట్లాడుతున్న ఏపీవో శ్రీహరి

వీర్నపల్లి: మండలకేంద్రంతో పాటు బాబాయి చెరువు తండా, భూక్యాతండా గ్రామాల్లో ఉపాధిహామీ పనులను మంగళవారం మండల ఉపాధిహామీ ఏపీవో శ్రీహరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వేసవి దృష్ట్యా ఉదయమే పనులకు వచ్చి పూర్తిచేసుకోవాలన్నారు.

ఇసుక ట్రాక్టర్లు సీజ్



తంగళ్లపల్లి: మండలంలోని ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను మంగళవారం తహసీల్దార్ జయంత్ కుమార్ సీజ్‌చేశారు. ప్రభుత్వ పనుల పేరుతో కస్బెకట్కూర్‌కు చెందిన కాంట్రాక్టర్ ఓబులాపూర్ సీసీరోడ్డు పేరుతో వేబిల్లు తీసుకున్నాడు. గ్రామంలో ఇసుక పోయాల్సింది పోయి నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా అంకిరెడ్డిపల్లిలో ఇసుకను డంప్ చేస్తుండగా తహసీల్దార్ జయంత్ కుమార్, ఆర్ఐ దినేశ్ కలిసి పట్టుకున్నారు. సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఒక్కో ట్రాక్టర్‌కు రూ.5వేల జరిమానా విధించారు. ఎస్పీ మహేశ్ బి. గీతే పరిశీలించి ఇసుక అక్రమ రవాణాపై కఠినంగా వ్యవహరించాలని పోలీస్ అధికారులకు సూచించారు.

విద్యార్థులు ఆందోళన చెందొద్దు

గంభీరావుపేట: మండలంలోని దమ్మన్నపేట ఆదర్శ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించారు. మోటివేషన్ స్పీకర్, కెరీర్ గైడెన్స్ నిపుణుడు సిద్దుల రవి విద్యార్థులకు మార్గనిర్దేశనం చేశారు. ఆందోళనకు గురికాకుండా, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీలత, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

డేంజర్ జంక్షన్

- వెంకటాపూర్ జంక్షన్ వద్ద తరచూ ప్రమాదాలు
- కనిపించని హెచ్చరిక బోర్డులు
- పట్టించుకోని అధికారులు
- రక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి



ప్రమాదకరంగా వెంకటాపూర్ జంక్షన్

ఎల్లారెడ్డిపేట: మూడు రహదారులను కలుపుతూ ఏర్పాటు చేసిన చౌరస్తా ప్రమాదాలకు నిలయంగా మారింది. మండలంలోని వెంకటాపూర్ శివారులో సిరిసిల్ల–కామారెడ్డి ప్రధాన రహదారి నుంచి రగుడు మీదుగా కరీంనగర్ జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు బైపాస్ రోడ్డు నిర్మించారు. ఈ రోడ్డుతో దూరం తగ్గడంతోపాటు వాహనాల రాకపోకలు తక్కువగా ఉండడంతో ప్రయాణం సులభతరంగా మారింది. అయితే నూతనంగా నిర్మించిన బైపాస్‌పై ఏడాది నుంచి రాకపోకలు ప్రారంభించారు. మూడు కూడళ్ల వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. నాలుగు నెలల్లోనే జంక్షన్ వద్ద 11 సార్లు ప్రమాదాలు జరగగా ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. ఇటీవల బైక్‌ను ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతిచెందాడు.

ప్రయాణం సులువు..

పట్టణంతో సంబంధం లేకుండా ఉమ్మడి కరీంనగర్‌కు వెళ్లేందుకు ప్రభుత్వం రూ. 5కోట్లతో బైపాస్ రోడ్డు నిర్మించారు. గతంలో కంటే 20 నిమిషాల ముందే ప్రయాణికులు గమ్యం చేరుతున్నారు. ప్రజలు ఇబ్బందులు లేకుండా రాకపోకలు సాగిస్తున్నా జంక్షన్ వద్ద కనీస చర్యలు తీసుకోవడం లేదు.

హెచ్చరిక బోర్డులు ఏవి?

వెంకటాపూర్ శివారులో నిర్మించిన జంక్షన్ వద్ద ఆర్ అండ్‌బీ అధికారులు కనీసం హెచ్చరిక, సూచిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. వాహనాల వేగం తగ్గించేందుకు హెచ్చరిబోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయకపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. దీంతో కొత్త బైపాస్‌పై జంక్షన్‌ను దాటి ప్రయాణాలు చేసేందుకు జంకుతున్నారు. వెంకటాపూర్ నుంచి రగుడు వద్ద సిరిసిల్ల–కరీంనగర్ ప్రధాన రహదారిని కలుస్తుంది. అక్కడసైతం అధికారులు ముగింపులో ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టలేదు. వాహనదారులు అతివేగంతో ప్రయాణాలు చేయడంతో పెద్దఎత్తున ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

రక్షణ చర్యలు చేపట్టాలి



జంక్షన్ వద్ద రోజు ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాలతో బైపాస్ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే వాహనదారులు జంకుతున్నారు. జంక్షన్ దగ్గర అధికారులు వెంటనే హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి. వెంకటాపూర్‌తో పాటు రగుడు వద్ద కూడ రక్షణ చర్యలు చేపట్టాలి.

– పొన్నాల తిరుపతిరెడ్డి, వెంకటాపూర్

సిగ్నల్ ఏర్పాటు చేయాలి



వెంకటాపూర్ జంక్షన్ వద్ద అధికారులు సిగ్నల్‌ను ఏర్పాటు చేయాలి. అక్కడ రెండుసార్లు ఆటోలు ఢీకొన్నాయి. జంక్షన్ కూడలిలో వాహనాలు స్పీడ్‌గా రావడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. గ్రామానికి ఆనుకొని జంక్షన్ ఉండడం, జన సమూహం అధికంగా ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

– దానియాల్, ఆటోడ్రైవర్, ఎల్లారెడ్డిపేట

రక్షణ చర్యలు తీసుకుంటాం

వెంకటాపూర్ నుంచి రగుడు వరకు బైపాస్ రోడ్డు నిర్మించాం. బైపాస్ రోడ్డును కలుపుతూ జంక్షన్‌ను ఏర్పాటు చేశాం. ఎల్లారెడ్డిపేట నుంచి సిరిసిల్ల వైపు వెళ్తున్న వాహనాలు వేగంతో వెళ్లడంతో జంక్షన్ దగ్గర అదుపుకాక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటాం.

– కిరణ్, ఏఈఈ, ఆర్అండ్‌బీ శాఖ



చందుర్తి : మండలంలోని మల్యాల గ్రామ శివారులో లోలెవల్ వంతెనకు సైడ్‌వాల్స్ లేక తరుచూ వాహనదారులు ప్రమాదాలబారిన పడుతున్నారు. లోలెవల్ వంతెనకు ఇరువైపులా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. లేదంటే ఆర్ అండ్‌బీ అధికారులు వంతెనకు ఇరువైపులా ప్రమాదాల నివారణకు సైడ్ వాల్స్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : నవ్యశ్రీ ఆర్అండ్‌బీ ఏఈ చందుర్తి, సెల్ నెం: 9392494019

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి



మాట్లాడుతున్న డీఎస్‌డీవో

కోనరావుపేట: వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా సాంఘిక సంక్షేమాధికారి విజయలక్ష్మి అన్నారు. మండలంలోని ధర్మారం హాస్టల్‌ను మంగళవారం సందర్శించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి హాస్టల్‌కు గుర్తింపు తేవాలన్నారు. ధర్మారం, నిమ్మపల్లి పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు మాజీ సర్పంచ్ కెంద గంగాధర్ ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



వేములవాడ: తెలంగాణ చౌక్‌లో సంబరాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



చందుర్తి : సంబరాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



గంభీరావుపేటలో..



బోయినపల్లిలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

వేములవాడ/వేములవాడ అర్బన్/గంభీరావుపేట/చందుర్తి/కోనరావుపేట/తంగళ్లపల్లి/బోయినపల్లి/ముస్తాబాద్/ఇల్లంతకుంట/వీర్నపల్లి: విద్యా ఉద్యోగాల్లో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులకు అసెంబ్లీలో ఏకగ్రీవ ఆమోదం చేయడంపై కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తంచేశారు. మంగళవారం ఆయా మండలాల్లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి సంబరాలు జరిపారు. పటాకులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. బీసీలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు వస్తాయన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఏనాడు బీసీలను పట్టించుకోలేదన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బీసీ బిల్లు చారిత్రాత్మకం



మాట్లాడుతున్న నాగుల సత్యనారాయణ గౌడ్

సిరిసిల్లటౌన్: ప్రభుత్వం బీసీ బిల్లును ఆమోదించడం చారిత్రాత్మకమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ అన్నారు. మంగళవారం సిరిసిల్లలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిపక్షాలతో కూడా ఈబిల్లు ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేశారు. బీసి బిల్లు ఫలితాలు త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు, ఉద్యోగాల్లో వెనుకబడిన వర్గాలకు అందుతాయన్నారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో టీపీసీసీ కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత, ఆకునూరి బాలరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ వెల్ముల స్వరూపరెడ్డి, గడ్డం నర్సయ్య, మ్యాన ప్రసాద్, కుడిక్యాల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోకు వినతి



ఇల్లంతకుంట: మూడునెలలుగా తమకు వేతనాలు అందడం లేదని, వెంటనే చెల్లించాలని మండల ఫీల్డ్ అసిస్టెంట్లు మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శశికళకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం తమకు పేస్కేల్ అమలుచేయాలన్నారు. మండల ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్, రాష్ట్ర ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం ఉపాధ్యక్షుడు మంద రాజు, తదితరులున్నారు.

అధ్వానంగా వసతి గృహాలు.. గురుకులాలు



సిరిసిల్ల: బాలికను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సిరిసిల్ల: గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు అధ్వానంగా మారాయని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, బీఆర్ఎస్ నాయకులు బొల్లి రామ్మోహన్ అన్నారు. చిన్నబోనాల గురుకులం విద్యార్థిని గొట్టిముక్కుల సువర్ణ కుక్కదాడిలో గాయపడగా మంగళవారం బీఆర్ఎస్ నాయకులు ఆస్పత్రిలో పరామర్శించారు. కాంగ్రెస్ పాలనలో గురుకులాలు, హాస్టళ్లు అధ్వానంగా తయారయ్యాయని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారని ఆరోపించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని చక్రపాణి, రామ్మోహన్ డిమాండ్ చేశారు. విద్యార్థిని కుటుంబానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అండగా ఉంటారని భరోసానిచ్చారు. బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని హరీష్, జిల్లా ఇన్‌ఛార్జి మానాల అరుణ్, చోటు ఉన్నారు.

వసతులు కల్పించాలి

సిరిసిల్లటౌన్: రాష్ట్రంలోని గురుకుల విద్యాలయాలపై ప్రభుత్వం వివక్ష వీడి వసతులు కల్పించాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ అన్నారు. చిన్న బోనాల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ (గురుకుల)లో కుక్కదాడిలో గాయపడిన విద్యార్థినిని ఆస్పత్రిలో పరామర్శించారు. అనంతరం గురుకుల పాఠశాలకు వెళ్లి వసతులను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొండ నరేశ్, ఉపాధ్యక్షుడు గాజుల సదానందం, మోర శ్రీహరి, ఉరగొండ రాజు, పట్టణ కార్యదర్శి పంపరి అర్జున్, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షుడు సుంకరి బాలకిషన్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు అంకారపు రాజు, మామిడాల మహేశ్, కోడం బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ నాయకుల దీక్ష



వేములవాడ అర్బన్ : దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు



ఎల్లారెడ్డిపేట: నిరసన దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

వేములవాడఅర్బన్: ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు జింక శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలో రిలే నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ నాలుగు గ్రూపులుగా చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎంఎస్పీ నాయకులు అవునూరి ప్రభాకర్, గుండా థామస్, భిక్షపతి, మహేందర్, బాబు, శంకరయ్య, మనోజ్ కుమార్, అరుణ్ కుమార్, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

ముస్తాబాద్: ఎస్సీ వర్గీకరణ చట్టం అమలుచేసేంత వరకు ఉద్యమం ఆగదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఖానపురం లక్ష్మణ్ అన్నారు. మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఇక్కడ మండలశాఖ అధ్యక్షుడు కొమ్మెట రాజు, పెద్దిగారి శ్రీనివాస్, రాకేశ్, కొమ్ము బాలయ్య, సాకలి రమేశ్, సుంచు మల్లయ్య, బాలకిషన్, బుచ్చయ్య తదితరులున్నారు.

గంభీరావుపేట: ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు మండలకేంద్రంలో నిరసన దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో తిరుపతి, నరేశ్, పర్శరాములు, ప్రదీప్, ప్రవీణ్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మాదిగ, మాదిగ ఉప కులాలకు రిజర్వేషన్ ప్రక్రియ పూర్తిస్థాయిలో వర్గీకరణ జరిపి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఖానాపురం లక్ష్మణ్, మండల అధ్యక్షుడు సోమారపు శరవింద్ డిమాండ్ చేశారు. మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన నిరసన దీక్ష నాలుగోరోజు చేపట్టారు. మండల ప్రధాన కార్యదర్శి బక్కి నర్సయ్య, ప్రచార కార్యదర్శి టి.నర్సయ్య, నాయకులు కనకరాజు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

- **డాక్టర్ అక్షయ్‌కు గోల్డ్‌మెడల్**



సిరిసిల్లటౌన్: ఎండీ జనరల్ మెడిసిన్ విభాగంలో పట్టణానికి చెందిన వైద్య విద్యార్థి డాక్టర్ చింతోజు అక్షయ్‌కుమార్ గోల్డ్‌మెడల్ సాధించారు. మంగళవారం డీవై పాటిల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్‌లో కాన్వొకేషన్ కార్యక్రమం జరిగింది. నిర్వాహకుల నుంచి డాక్టర్ అక్షయ్ గోల్డ్ మెడల్ పొందడంతో జిల్లా ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ చింతోజు శంకర్, డాక్టర్ పెంచలయ్య, ప్రముఖ వైద్యులు డాక్టర్ రమణారావు, డాక్టర్ కందేపి ప్రసాద్‌రావు, డాక్టర్ శ్రీవాణి, డాక్టర్ సంతోష్‌చారి, అనూష, తదితరులు అభినందనలు తెలిపారు.

- **బీఆర్ఎస్వీ నాయకుల నిరసన**



సిరిసిల్లటౌన్: ఉస్మానియా యూనివర్సిటీపై ఇచ్చిన సర్క్యులర్ ని రద్దు చేయాలని బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని హరీశ్ డిమాండ్ చేశారు. అసెంబ్లీ ముట్టడికి మంగళవారం వెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్టు చేయగా ఠాణాలో నిరసన తెలిపి మాట్లాడారు. నాయకులు కంచర్ల రవిగౌడ్ తదితరులున్నారు.

తంగళ్లపల్లి : మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులను మంగళవారం తెల్లవారుజామున పోలీసులు ముందస్తు అరెస్టు చేసి తంగళ్లపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్నారన్న సమాచారం మేరకు బీఆర్ఎస్వీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. బీఆర్ఎస్వీ నాయకులు చీమల ప్రశాంత్ యాదవ్, ఎల్లం యాదవ్, పొన్నాల చక్రపాణి, సయ్యద్ అఫ్రోజ్, భాస్కర్ గౌడ్ ఉన్నారు.

- **ప్రవీణ్‌రెడ్డికి సన్మానం**



ఎల్లారెడ్డిపేట: జిల్లా ఆర్ఎంపీ అసోషియేషన్ అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన రాచర్లగొల్లపల్లికి చెందిన పాతూరి ప్రవీణ్‌రెడ్డిని మంగళవారం రెడ్డి ఎంప్లాయీస్, ప్రొఫెషనల్స్ అసోషియేషన్(రేపా) ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం నిర్వహించారు. రేపా ప్రతినిధులు యమగొండ బాల్‌రెడ్డి, గుండాడి వెంకట్‌రెడ్డి, వంగ గిరిధర్‌రెడ్డి, చందుపట్ల లక్ష్మారెడ్డి, మోతె దేవిరెడ్డి, కోల బాపురెడ్డి, ముత్యాల శ్రీనివాస్‌రెడ్డి, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, నాయిని భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- **వరకట్న వేధింపులపై ముగ్గురిపై కేసు**

ఎల్లారెడ్డిపేట: మండలంలోని అక్కపల్లికి చెందిన చీకట్ల రాధికను అదనపు కట్నం కోసం వేధిస్తున్న ఘటనలో ముగ్గురిపై మంగళవారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై రమాకాంత్ తెలిపిన వివరాలు.. అక్కపల్లికి చెందిన రాధికతో ఇదే మండలంలోని హరిదాస్‌నగర్‌కు చెందిన చీకట్ల శ్రీకాంత్‌తో మూడేళ్లక్రితం వివాహమైంది. ఏడాదిగా రూ. లక్ష అదనపు కట్నం తీసుకురావాలని భర్త శ్రీకాంత్ అత్త, మామలు ఎల్లవ్వ, రాజయ్యలు రాధికను వేధిస్తున్నారు. ఈ మేరకు రాధిక పోలీసులకు ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమాకాంత్ పేర్కొన్నారు.

- **రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు**

ఇల్లంతకుంట: కందికట్కూర్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. గ్రామస్తుల వివరాల ప్రకారం.. గాలిపెల్లికి చెందిన బొలుమాల శ్రీనివాస్ భార్య, కూతురు దీపికతో ఆటోలో కూరగాయలు తీసుకొని వెళ్తున్నాడు. కందికట్కూర్ సమీపంలో ట్రాక్టర్ ఢీకొనడంతో శ్రీనివాస్, దీపికకు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం 108లో సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

- **దీక్ష విరమించిన ఎమ్మార్పీఎస్ నాయకులు**

ఇల్లంతకుంట: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్షను మంగళవారం విరమించారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదించడంపై హర్షం వ్యక్తంచేశారు. ఇక్కడ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద రాజు, మల్లయ్య, కాస్పాక రాములు, తదితరులు ఉన్నారు.

- **సద్వినియోగం చేసుకోవాలి**

ఎల్లారెడ్డిపేట: ప్రభుత్వం నిరుద్యోగుల కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని బీసీ మండల అధ్యక్షుడు అన్నవేణి రవియాదవ్ కోరారు. మండలకేంద్రంలో ఆయన మాట్లాడారు. ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

- **నీటి సమస్యను పరిష్కరించండి**

ముస్తాబాద్: మండలకేంద్రంలోని కేసీఆర్ కాలనీలో పదిరోజులుగా నీటి సమస్య ఉందని కాలనీ వాసులు వాపోతున్నారు. దీనిపై మిషన్ భగీరథ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని చింతోజు బాలయ్య పేర్కొన్నారు. నిత్యం పంటపొలాల నుంచి బిందెలతో నీటిని తెచ్చుకుంటున్నామని పేర్కొన్నారు. కనీసం నీటి ట్యాంకర్ల ద్వారా నీరందించాలని కోరారు.

- **విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి**

కోనరావుపేట: నిజామాబాద్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలరని ఉపాధ్యాయులు సూచించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ప్రధానోపాధ్యాయుడు షాబొద్దీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముగిసిన రోడ్డు పంచాయితీ

- దుమాల– అక్కపల్లి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం

ఎల్లారెడ్డిపేట: మండలంలోని దుమాల నుంచి అక్కపల్లి వరకు రోడ్డు విస్తరణ పనుల పంచాయతీ ముగిసింది. పంటపొలాల పక్కనుంచే రోడ్డు పనులు జరుగుతున్నాయని రైతులు, బాధితులు రోడ్డు నిర్మాణ పనులు అడ్డుకుంటున్నారు. మంగళవారం రోడ్డు పనులు జరుగుతుండగా రైతులు మరోసారి అడ్డుకున్నారు. పోలీసులు అక్కడికి చేరుకొని పనులు అడ్డుకుంటే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కాగా గతంలో దుమాలకు చెందిన రైతు రామిండ్ల రాకేశ్‌తో మరోరైతు రాజిరెడ్డి భూమిలోంచి అక్కపల్లికి రోడ్డు తీస్తుండగా, ఇరువురి భూమిలోంచి సమానంగా భూమిని సేకరించడం లేదని అభ్యంతరం తెలుపుతూ రాకేశ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. దీంతో రోడ్డు నిర్మాణ పనులకు నిలిచిపోయాయి. ఈ క్రమంలో గ్రామస్తులు ఎలాంటి గొడవలు జరగకుండా మంగళవారం పోలీసులకు సమాచారం ఇచ్చి వారి ముందు ఇరువురు రైతులను ఒప్పించి స్థల సేకరణ చేశారు. దీంతో రోడ్డు విస్తరణ, బీటీరోడ్డు పనులు తిరిగి ప్రారంభమయ్యాయి.

గురుకుల పాఠశాల ఎదుట ధర్నా

సిరిసిల్లటౌన్: సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో విద్యార్థినిని పిచ్చికుక్క కరవడంపై విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. మంగళవారం చిన్నబోనాలలోని పాఠశాల ముందు ఎస్ఎఫ్ఐ, ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుండెల్లి కల్యాణ్, మల్లారపు ప్రశాంత్, ఏబీవీపీ జిల్లా కన్వీనర్ రాజురావు, ఎనగందుల శ్రీనివాస్, కార్తీక్, గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పరామర్శ

చిన్నబోనాల సోషల్ వెల్ఫేర్ గురుకుల విద్యాలయంలో కుక్క కరిచిన సంఘటనపై సోషల్ వెల్ఫేర్ శాఖ మాజీ కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ ఆరా తీశారు. జిల్లాసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని గొట్టిముక్కల సువర్ణతో ఫోన్‌లో మాట్లాడారు. తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు.